




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 12 సంచిక : 156 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 10 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :156 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 10 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




తొలి ఎన్నికల బరిలో విజయ్..

## రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!

- చెన్నైలోని విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలపై విజయ్ గురి
- పట్టణ, ప్రాంతీయ ఓటర్లను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహం
- రెండు స్థానాల్లోనూ అధికార డీఎంకేతోనే విజయ్ ప్రధాన పోటీ

- మిగతా 2లో...

## అమెరికాతో ఉద్రిక్తతలు..

### 37 ఏళ్ల సంప్రదాయానికి ఖమేనీ బ్రేక్

- 37 ఏళ్లలో తొలిసారి ఎయిర్‌ఫోర్స్ సమావేశానికి గైర్హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ
- అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఈ అనూహ్య పరిణామం
- గల్ఫ్ ప్రాంతంలో భారీగా సైనిక బలగాలను మోహరిస్తున్న అమెరికా
- అమెరికా దాడి చేస్తే యుద్ధం తప్పదని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు

- మిగతా 2లో...



# ఉత్పత్తులకు బ్రాండింగ్, నాణ్యతే ముఖ్యం

- స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు. అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, దీనికి అవసరమైన నిధులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) సమకూరుస్తుందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పేరుకుపోయిన చెత్తను (లెగసీ వేస్ట్) వేగంగా తొలగించాలని స్పష్టం చేశారు.

**50శాతం పచ్చదనమే లక్ష్యం**

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఉగాది నుంచి పాఠశాలల్లో దేశీయ వృక్ష జాతుల పెంపకంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తీరప్రాంత కోత నివారణకు ఉపముఖ్యమంత్రి చేపట్టిన ప్రాజెక్టును అభినందించిన సీఎం, కోతను అరికట్టడంతో పాటు రైతులకు ఆదాయం అందించేలా ఆర్కిడ్స్ సాగును ప్రోత్సహించాలని సూచించారు.



## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు.. అయినా జైలుకే!

- సీఎంపై వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబుకు బెయిల్
- విడుదలవుతున్న సమయంలోనే మరో కేసు తెరపైకి
- పోలీసులతో దురుసు ప్రవర్తన కేసులో 14 రోజుల రిమాండ్
- ఈ నెల 22 వరకు అంబటికి జ్యుడీషియల్ కస్టడీ
- తిరిగి రాజమహేంద్రవరం జైలుకే అంబటి

- మిగతా 2లో...



స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి

## విపక్షాల ప్లాన్..

ముదురుతున్న లోక్‌సభ వివాదం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన విపక్షాలు
- ప్రధానిపై దాడి జరగొచ్చన్న స్పీకర్ వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌తో మరింత పెరిగిన రాజకీయ వేడి

2లో...

పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్రమవుతున్న విభేదాల నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస



'పరీక్షా పే చర్చ'లో దేశ నిర్మాణంపై

## విద్యార్థులకు మోదీ పాఠాలు

- వికసిత భారత్ గురించి విద్యార్థులు ఆలోచించడంపై ప్రధాని మోదీ హర్షం
- అన్నం వృథా చేయకపోవడం దేశ నిర్మాణంలో భాగమేనని సూచన
- విజయానికి క్రమశిక్షణే పునాది అని విద్యార్థులకు ప్రధాని స్పష్టీకరణ
- 'పరీక్షా పే చర్చ'లో విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోదీ

- మిగతా 2లో...

పంజాబ్ సీఎం విదేశీ పర్యటనకు

## అనుమతినివ్వని కేంద్రం

- వివాదంగా మారిన పొలిటికల్ క్లియరెన్స్ నిబంధన
- సీఎంల ఫారిన్ టూర్లకు విదేశాంగ శాఖ అనుమతి తప్పనిసరి
- కక్ష సాధింపు చర్యలంటూ కేంద్రంపై ఆప్ మండిపాటు

పెన్ పవర్ డెస్క్:పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విదేశీ పర్యటనపై కేంద్ర ప్రభుత్వం మరోసారి నీళ్లు చల్లింది. యూరప్ లో పర్యటించేందుకు మాన్ విదేశాంగ శాఖ అనుమతి కోరగా తిరస్కరించింది. దీంతో ముఖ్యమంత్రి మాన్

- మిగతా 2లో...





## ఎంఐఎం మద్దతు లేకుండా కాంగ్రెస్ గెలిచిందా?


- రెడ్లు అయినా, రావులు అయినా తమ దగ్గరకు రావాల్సిందే అన్న ఒవైసీ
- మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపుతామని వ్యాఖ్య
- ముఖ్యమంత్రులే తమ దగ్గరకు రావాలన్న ఒవైసీ

పెన్ పవర్ డెస్క్: రెడ్లు అయినా, రావులు అయినా తమ దగ్గరకు రావాల్సిందేనని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రుల దగ్గరకు తాము వెళ్లమని, వాళ్లే తమ దగ్గరకు రావాలని అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎంఐఎం మద్దతు లేకుండానే కాంగ్రెస్ గెలిచిందా?

- మిగతా 2లో...

ఏపీలో నియోజకవర్గాలకు ర్యాంకులు..

## ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు..



- ఏపీలో 175 నియోజకవర్గాల పనితీరుపై ప్రభుత్వ ర్యాంకులు
- 93 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం
- రెండో స్థానంలో నిలిచిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక
- AG గ్రేడులో 21, A గ్రేడులో 153, B గ్రేడులో ఒకే ఒక్క నియోజకవర్గం
- ఎమ్మెల్యేల పనితీరు, పథకాల అమలు ఆధారంగా ర్యాంకుల కేటాయింపు

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# సుప్రీం తీర్పు: టీచర్స్‌పై ప్రభావం

2011 కంటే ముందు ఉపాధ్యాయులుగా చేరిన వారికి రెండు సంవత్సరాల లోపు టెట్ పరీక్షను ఉత్తీర్ణత సాధించాలని లేకుంటే ఉద్యోగాన్ని వదులుకోవాల్సి వస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి, మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. తెలంగాణ లోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, ఎయిడెడ్, ఇతర పాఠశాలలలో పనిచేసే టీచర్స్ ఎలిజిబుల్ టెస్ట్ (టెట్)తో భయాందోళనకు గురవుతున్నారు. సుప్రీంకోర్టు 31 ఆగస్టు, 2025 న ప్రతి ఒక్క టీచర్ టెట్ ఉత్తీర్ణత సాధించాలని లేదా ఉద్యోగం వదులుకోవాల్సి వస్తుందని ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన విధానం అనుసరిస్తుందో అని టీచర్స్ ఎదురుచూస్తున్నారు. 2009లో విద్యా కమిషన్ వచ్చిన తర్వాత 2010 నుండి టెట్ అమలులోకి వచ్చింది. టెట్ అమలులోకి వచ్చిన తరువాత 2012, 2017, 2024 మూడుసార్లు టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరిగింది. టెట్ వారికి అమలులోకి వచ్చింది. అంతకు ముందు జరిగిన టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో టెట్ అమలులో లేదు. సుప్రీంకోర్టు తీర్పులో ఐదు సంవత్సరాల లోపు పదవీ విరమణకు దగ్గర ఉన్న వాళ్ళకు మినహాయింపు ఇచ్చారు. 1996 నుండి టీచర్స్‌గా ఉన్న వాళ్ళకు, 30 సంవత్సరాలు కావస్తున్న 50 సంవత్సరాలు దాటిన వాళ్ళు అనేక మంది ఉన్నారు. వాళ్ళలో కంటి చూపు, మోకాళ్ళనొప్పులు, ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న వాళ్ళు అనేక మంది ఉన్నారు. 50 సంవత్సరాలు దాటిన వారికి మినహాయింపు ఇవ్వడం కనీస న్యాయం. ప్రధానోపాధ్యాయ పదోన్నతిలో 50 సంవత్సరాలు దాటిన వారికి డిపార్ట్‌మెంట్ పరీక్ష నుండి మినహాయింపు ఉంది. 2024 సంవత్సరంలో ఎన్‌సిటిఇ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివరణ కోరితే 2010 కంటే ముందు టీచర్స్‌కు టెట్ అవసరం లేదని వివరణ ఇచ్చారు. ప్రస్తుతం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు 30 నుండి 40 వేల మంది టీచర్స్‌పై ప్రభావం పడుతుంది. భాషోపాధ్యాయులు ఉర్దూ, కన్నడ ఇతర దేశ భాషలలో బోధించే ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్‌లో పేపర్ 3 నిర్వహిస్తున్నారు. తెలంగాణలో భాషోపాధ్యాయులకు సాంఘిక శాస్త్రం 60 మార్కులకు కేటాయించడం వలన అనేక మంది తెలుగులో ఉత్తీర్ణత సాధించడం లేదు. ముఖ్యంగా తెలుగు భాషలో నిర్వహించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు కోరుకుంటున్నారు. బయాలజీ ఉపాధ్యాయులకు గణితం, భౌతిక శాస్త్రంలో పరీక్షలు నిర్వహించడం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను, వారి మానసిక వేదనను అర్థం చేసుకొని పేపర్ 3 నిర్వహించి భాషోపాధ్యాయులకు న్యాయం చేయాలి. ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు 60 మార్కులు, బిసిలకు 75 మార్కులు, ఒసిలకు 90 మార్కులు రావాలనడం సమంజసంగా లేదు. ఏ పరీక్షలలోనైనా 35 మార్కులకే ఉత్తీర్ణత ఉంటుంది. అలాంటిది టెట్‌లో 90 మార్కులు రావాలన్న నియమం ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తుంది. కులప్రాతిపదికన మార్కులు కేటాయించడం ఏ పరీక్షలలోనూ లేదు. ఒక పాఠశాలలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి నలుగురు ఉపాధ్యాయులు ఉంటే నలుగురిలో ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులకు 65% మార్కులు, బిసి ఉపాధ్యాయుడికి 77 మార్కులు, జనరల్ (ఒసి) ఉపాధ్యాయుడికి 89 మార్కులు అందరి కంటే ఎక్కువ వచ్చినప్పటికీ ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఉపాధ్యాయులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రకటించి జనరల్ ఉపాధ్యాయుడు ఉత్తీర్ణత కాలేదు అనడం విశేషం. సమాజం దృష్టిలో, విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టిలో, వారి భార్యాబంధువుల దృష్టిలో టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించని ఉపాధ్యాయుడిగా చిన్నచూపు. టెట్ పరీక్ష అంటే ఉపాధ్యాయ అర్హత పరీక్ష 25, 30 సంవత్సరాల నుండి పదవ తరగతి విద్యార్థులకు బోధించి, ఉత్తమ పౌరులను తయారు చేసి కొంత మంది విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించేటట్లు సలహాలు, సహకారం అందించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం చేత, స్వేచ్ఛంద సంస్థల చేత ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానింపబడి టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించనంత మాత్రాన ఉపాధ్యాయ వృత్తికి పనికి రాడనడం ఏ రకమైన నీతి, న్యాయం, ధర్మమో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్‌సిఆర్‌టిఇ) ఆధ్వర్యంలో పుస్తక రచయితలుగా ఉన్నవారు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించలేదు కాబట్టి ఉపాధ్యాయుడిగా అర్హత లేదు అనడం సమంజసమేనా? భాషోపాధ్యాయులు (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడం, తమిళం ఇతర దేశీయ భాషలు)బయోలజీ బోధించే ఉపాధ్యాయులకు వారు బోధించే సబ్జెక్టులో టెట్ పరీక్షను నిర్వహించకుండా వారికి సంబంధం లేని ఆంగ్లం, సాంఘికశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రం, మానసిక శాస్త్రంలో పరీక్షలను నిర్వహించి ఉత్తీర్ణత సాధించాలని అనడం విచారించదగిన విషయంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయ అర్హత పరీక్ష మాదిరిగా డాక్టర్ అర్హత పరీక్ష, న్యాయవాద అర్హత పరీక్ష, ఇంజినీర్ అర్హత పరీక్ష అంటూ ఏ వృత్తిలో లేని అర్హత పరీక్ష ఉపాధ్యాయులకు మాత్రమే నిర్వహించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెట్ ఉత్తీర్ణత సాధించకుంటే పదోన్నతి రాదనడం, ఉద్యోగం వదులుకోవలనడం ఇదేమి న్యాయమని అనేకమంది ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. విద్య ఉమ్మడి జాబితాలో ఉండడంవల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన విధానం అమలు చేస్తుందో అని ప్రశ్నార్థకంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీచర్స్‌గా 2010 కంటే ముందు ఉన్న వాళ్ళకు టెట్‌నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుకుంటున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్‌టిఎఫ్) ఆధ్వర్యంలో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పదవీవిరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు నగదు రహిత హెల్త్ కార్డుల కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయడం గొప్ప పరిణామంగా వారు భావిస్తున్నారు.

# ఏపీలో నియోజకవర్గాలకు ర్యాంకులు.. ఎమ్మెల్యేల పనితీరుకు మార్కులు..

ఏపీలో ప్రభుత్వ పాలనను పరుగులు పెట్టించేందుకు సీఎం చంద్రబాబు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పనితీరుపై సర్వే నిర్వహించి, వాటికి ర్యాంకులు, గ్రేడులు కేటాయించారు. ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంతృప్తి వంటి అంశాల ఆధారంగా చేపట్టిన ఈ సర్వేలో 93 శాతం మార్కులతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గానికి బీజేపీ నేత సుజనా చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.తాజాగా విడుదల చేసిన ఈ ర్యాంకుల్లో 92 శాతం మార్కులతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గాజువాక నియోజకవర్గం రెండో స్థానాన్ని దక్కించుకుంది. కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం, విజయవాడ తూర్పు నియోజకవర్గాలు వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ప్రభుత్వ పథకాల అమలు, శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండటం, ఫైళ్ల పరిష్కారం వంటి పలు కీలక అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ సర్వే నిర్వహించారు.

రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాలను ఞా+, ఞా, దీ గ్రేడులుగా విభజించారు. వీటిలో 21 నియోజకవర్గాలు ఞా+ గ్రేడులో, 153 నియోజకవర్గాలు ఞా గ్రేడులో ఉండగా, కేవలం ఒక్క నియోజకవర్గం మాత్రమే దీ గ్రేడులో నిలవడం గమనార్హం.

పాలనలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్న చంద్రబాబు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇటీవలే ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, వారి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు సలహాలు ఇస్తూ, వారిని ప్రోత్సహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన పల్లా శ్రీనివాసరావు, తాజాగా ఆయన నియోజకవర్గం పనితీరులోనూ రెండో స్థానంలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పనితీరును మరింత మెరుగుపరచుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.

# అమెరికాతో ఉద్రిక్తతలు..

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్‌లో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ 37 ఏళ్లుగా పాటిస్తున్న ఒక కీలక సంప్రదాయాన్ని తొలిసారిగా పక్కనపెట్టారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 8న జరిగే వైమానిక దళ కమాండర్ల సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. 1989లో నాయకత్వ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఖమేనీ ప్రతి సంవత్సరం ఈ సమావేశానికి హాజరవుతూ వస్తున్నారు. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో కూడా ఆయన ఈ సమావేశాన్ని నిర్వహించారు. 1979 ఫిబ్రవరి 8న ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు పహ్లావి రాజవంశాన్ని కూలదోసి, ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అయతొల్లా రుహొల్లా ఖమేనీకి మద్దతు ప్రకటించారు. ఆ చారిత్రక ఘటనకు గుర్తుగా ఏటా ఈ తేదీన వైమానిక దళ ఉన్నతాధికారులు సుప్రీం లీడర్‌తో భేటీ అవుతారు. ఈ ఏడాది ఖొమేనీకి బదులుగా ఆర్మీ చీఫ్ అబ్దొల్‌రహీం మౌసవి కమాండర్లతో సమావేశమయ్యారు.

**అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతలు**

ఖమేనీ గైర్హాజరు వెనుక అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతలే కారణమని అంతర్జాతీయంగా విశ్లేషణలు వెలువడుతున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా తన సైనిక ఉనికిని భారీగా విస్తరిస్తోంది. తమపై అమెరికా దాడి చేస్తే, ఈసారి యుద్ధం మధ్యప్రాచ్యం మొత్తం విస్తరిస్తుందని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. గతేడాది జూన్‌లో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య 12 రోజుల పాటు జరిగిన యుద్ధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు.

ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తన యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌకను అరేబియా సముద్రానికి పంపింది. డజను ఎఫ్-15 ఫైటర్ జెట్లు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఇతర యుద్ధ విమానాలు జోర్డాన్‌లోని వైమానిక స్థావరానికి చేరుకున్నాయని బీబీసీ తన కథనంలో పేర్కొంది. యూఎస్ఎస్ డెల్బర్ట్ డి బ్లాక్ యుద్ధనౌక సూయజ్ కాలువ ద్వారా ఎర్ర సముద్రంలోకి ప్రవేశించినట్టు శాటిలైట్ చిత్రాలను విశ్లేషించి వెల్లడించింది. గల్ఫ్ ప్రాంతంలో నిఘా కోసం పలు డ్రోన్లు, నిఘా విమానాలు కూడా తిరుగుతున్నట్టు సమాచారం. ఇరాన్ క్షిపణి వ్యవస్థపై చర్చ జరగాలని అమెరికా పట్టుబట్టడం, తాము కేవలం అణు కార్యక్రమంపైనే చర్చిస్తామని ఇరాన్ స్పష్టం చేయడంతో ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# తొలి ఎన్నికల బరిలో విజయ్.. రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!

నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ తన రాజకీయ అరంగేట్రానికి పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని విరుగంబాక్కం, మధ్య తమిళనాడులోని తిరుచ్చి తూర్పు స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఇది పార్టీ విస్తరణతో పాటు వ్యవస్థాపకుడైన విజయ్‌కు బలమైన ఆరంభం ఇచ్చేందుకు రూపొందించిన వ్యూహమని టీవీకే నేతలు చెబుతున్నారు. చెన్నైలోని విరుగంబాక్కం నియోజకవర్గం పట్టణ ఓటర్లు, మొదటిసారి ఓటు వేయనున్న యువతలో విజయ్‌కు మంచి ప్రచారం కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేయడం ద్వారా పార్టీ కేవలం చెన్నైకే పరిమితం కాదనే సంకేతాన్ని రాష్ట్రవ్యాప్తంగా పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.వాస్తవానికి వెలచ్చేరి, విక్రవాండి, నాగపట్టణం వంటి నియోజకవర్గాలను కూడా పరిశీలించినా, ఓటర్లతో ఉన్న పరిచయం, క్షేత్రస్థాయిలో పార్టీ సన్నద్ధత ఆధారంగా విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలను ఖరారు చేసినట్లు సమాచారం. విజయ్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండటం, అధికార డీఎంకే బలంగా ఉండటంతో గెలుపు అవకాశాలను పెంచుకునేందుకే రెండు చోట్ల పోటీ చేయాలనే జాగ్రత్తతో కూడిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాలకు డీఎంకే ఎమ్మెల్యేలు ఏ.ఎం.వి. ప్రభాకర రాజా, ఇనిగో ఎస్. ఇరుదయరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ రెండు చోట్లా పోటీ ఆసక్తికరంగా మారనుంది. త్వరలోనే విజయ్ తన ప్రచార వ్యూహాలను ప్రకటించి, బహిరంగ సభలను ముమ్మరం చేయనున్నారు.

# ‘పరీక్షా పే చర్చ‘లో దేశ నిర్మాణంపై విద్యార్థులకు మోదీ పాఠాలు

10, 12వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ‘వికసిత భారత్‘ నిర్మాణం గురించి ఆలోచిస్తుండటం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్తు లక్ష్యాలపై యువత దృష్టి సారించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇవాళ ‘పరీక్షా పే చర్చ 2026‘ రెండో ఎపిసోడ్‌లో భాగంగా ఆయన దేశవ్యాప్తంగా విద్యార్థులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కోయంబత్తూరుతో పాటు పలు ప్రాంతాల విద్యార్థులతో ప్రధాని సంభాషించారు. 2047 నాటికి దేశాభివృద్ధికి దోహదపడాలనే విద్యార్థుల ఆసక్తిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాల పౌరులలో ఉండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. “ఇంట్లో భోజనం చేసేటప్పుడు ప్లేటులో ఒక్క మెతుకు కూడా వృథా చేయకుండా తినడం అలవాటు చేసుకోండి. ఇలా దేశంలోని ప్రతి ఒక్కరూ చేస్తే ఎంత ఆహారం ఆదా అవుతుందో ఊహించండి. ఇలాంటి చిన్న పనులే బలమైన, బాధ్యతాయుతమైన భారత నిర్మాణానికి పునాదులు వేస్తాయి“ అని మోదీ విద్యార్థులకు వివరించారు.

అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు ఆగడం వంటి చిన్న విషయాలు కూడా వ్యక్తిగత క్రమశిక్షణకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. స్ఫూర్తి, ప్రేరణ వంటివి విజయానికి కేవలం అదనపు హంగులు మాత్రమేనని, కానీ క్రమశిక్షణే దానికి అసలైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో విడతగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి 4.5 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు రావడం విశేషం. పరీక్షల ఒత్తిడిని తగ్గించడంతో పాటు దేశ ప్రగతిలో తమ పాత్ర గురించి విద్యార్థులను ఆలోచింపజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

# అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు..అయినా జైలుకే!

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఒక కేసులో ఊరట లభించినా, ఆయన జైలు నుంచి ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కేసులో గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు ఇవాళ ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని అంతా భావించారు.అయితే, ఆయన బెయిల్‌పై విడుదలవుతున్న సమయంలోనే పట్టాభిపురం పోలీసులు మరో కేసులో రంగప్రవేశం చేశారు. గతంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై నమోదైన కేసులో పీటీ వారెంట్‌పై అంబటిని స్పెషల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం, ఆయనకు 14 రోజుల పాటు అంటే ఈ నెల 22 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.సీఎంపై వ్యాఖ్యల కేసులో ఈ నెల 1న అరెస్టయిన అంబటి, అప్పటి నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరో కేసులో రిమాండ్ పడటంతో పోలీసులు ఆయన్ను తిరిగి రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. కాగా, అంబటి రాంబాబుపై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36 కేసులు నమోదైనట్లు సమాచారం.

# ఎంఐఎం మద్దతు లేకుండా కాంగ్రెస్ గెలిచిందా?

- మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం సత్తా ఏమిటో చూపుతామని అన్నారు. మరోవైపు అసోం సీఎం హిమంత బిశ్వపై హైదరాబాద్ పోలీసులకు ఒవైసీ ఫిర్యాదు చేశారు. ముస్లింలను కాల్చుతున్నట్టుగా ఉన్న వీడియోను పోస్టు చేసినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని ఒవైసీ అన్నారు. ముస్లింలను రెచ్చగొట్టేందుకు దురుద్దేశపూర్వకంగా ఈ వీడియోను హిమంత పోస్టు చేశారని మండిపడ్డారు. జాతీయ సమైక్యతకు విఘాతం కలిగించేలా ఆయన తీరు ఉందని విమర్శించారు.

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి

# విపక్షాల ప్లాన్..

- మొదటి పేజీ తరువాయి

తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు, ఇరుపక్షాల మధ్య అపనమ్మకం ముదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

గత గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించాల్సి ఉండగా, విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సభను స్పీకర్ అర్ధాంతరంగా వాయిదా వేశారు. ‘ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు ఏదో అనుకోనిది చేయొచ్చని సమాచారం అందింది‘ అని ఓం బిర్లా చెప్పడం వివాదానికి దారితీసింది. అంతకుముందు కొందరు మహిళా ఎంపీలు ప్లకార్డులతో ప్రధాని సీటు వద్దకు (ఆ సమయంలో ప్రధాని అక్కడ లేరు) వెళ్లారు. స్పీకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ “పూర్తి అబద్ధాలు“ అని కొట్టిపారేశారు. “ప్రధాని ఇప్పుడు స్పీకర్ చాటున దాక్కుంటున్నారు... ఆయనకు ధైర్యం లేదు“ అని ఆమె తీవ్రంగా విమర్శించారు.ఈ అవిశ్వాస తీర్మానంలో స్పీకర్‌కు వ్యతిరేకంగా మూడు ప్రధాన అంశాలను ప్రతిపక్షాలు హైలైట్ చేయనున్నాయి. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన పుస్తకంలోని కొన్ని భాగాలను చదివేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడం మొదటిది. అదే సమయంలో కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న పుస్తకాల నుంచి చదివేందుకు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేకు అనుమతి ఇవ్వడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన దూబేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి. 2020లో భారత్-చైనా సరిహద్దు వివాదంపై ఉన్న ఆ పుస్తక భాగాలను రికార్డుల్లో చేర్చాలని రాహుల్ పట్టుబట్టారు. తాను ఆ సమాచారానికి బాధ్యత వహిస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చినా స్పీకర్ అంగీకరించలేదు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో నిరసన తెలిపిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలను సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. “రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. దీనిపై నిరసన తెలిపితే మమ్మల్ని సస్పెండ్ చేశారు. ఇది అంత పెద్ద నేరమా?“ అని సస్పెండైన ఎంపీ అమరీందర్ రాజా వారింగ్ ప్రశ్నించారు. ఈ పరిణామాలతో పార్లమెంట్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

## పంజాబ్ సీఎం విదేశీ పర్యటనకు

# అనుమతినివ్వని కేంద్రం

- మొదటి పేజీ తరువాయి

పర్యటన అర్ధాంతరంగా రద్దయింది. ఇటీవల మాన్ విదేశీ పర్యటనలకు అనుమతి నిరాకరించడం ఇది వరుసగా మూడోసారి కావడం గమనార్హం. పంజాబ్ ప్రభుత్వం వచ్చే నెలలో నిర్వహించ తలపెట్టిన ‘ఇన్వెస్టర్స్ సమ్మిట్‘ కోసం పెట్టుబడులను ఆహ్వానించడానికి భగవంత్ మాన్ చెక్ రిపబ్లిక్ మరియు నెదర్లాండ్స్‌లో పర్యటించాల్సి ఉంది. పారిశ్రామికాభివృద్ధి, విద్య, మరియు విదేశీ పంజాబీల సహకారం కోసమే ఈ పర్యటన ఖరారైంది. అయితే కేంద్రం నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడింది.

**వివాదాస్పదంగా ‘పొలిటికల్ క్లియరెన్స్’**

రాష్ట్రాల ముఖ్యమంత్రులు విదేశాల్లో పర్యటించేందుకు విదేశాంగ శాఖ అనుమతి తీసుకోవడం తప్పనిసరి. దీనినే పొలిటికల్ క్లియరెన్స్ గా వ్యవహరిస్తారు. అయితే, ఈ నిబంధన చుట్టూ వివాదాలు ముసురుకుంటున్నాయి. పంజాబ్ విషయానికి వస్తే.. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పర్యటనలపై కేంద్రం వరుసగా ఆంక్షలు విధిస్తోంది. పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరిస్తోంది. ఈ ఏడాది జనవరిలో యూకే మరియు ఇజ్రాయెల్ లో పర్యటించేందుకు మాన్ అనుమతి కోరగా నిరాకరించింది. గతంలో పారిస్ ఒలింపిక్స్ సందర్శనకూ ఇలాగే అడ్డుచెప్పడంతో ఆ పర్యటన రద్దయింది. తాజాగా చెక్ రిపబ్లిక్, నెదర్లాండ్స్ పర్యటనకూ మాన్ కు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. అయితే, ఈ అనుమతిని నిరాకరించడానికి గల కారణాలను విదేశాంగ శాఖ బహిరంగంగా వెల్లడించలేదు. ఈ వ్యవహారం ఇప్పుడు కేంద్ర-రాష్ట్ర సంబంధాల మధ్య మరోసారి చిచ్చు రేపింది.

**కేంద్రంపై ‘ఆప్’ విమర్శ**

కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల అభివృద్ధిని కేంద్రం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు విదేశాలకు వెళ్తున్నప్పుడు పంజాబ్ సీఎంకు మాత్రమే అనుమతి ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తున్నారు.


పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పంచాయితీ పరిధి గ్రామాల్లో కాలువల పూడిక తీత.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 09 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుఖల్లు పంచాయతీ పరిధిలోగల గ్రామాలను ముస్తాబు కార్యక్రమం అమల్లో భాగంగా సర్పంచ్ నీలావతి ఆధ్వర్యంలో దాదిపురం గ్రామ వీధి కాలువాల పూడిక తీస్తూ గ్రామం చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. పంచాయతీలో ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలనేదే నా ధ్యయమని. ప్రతి గ్రామానికి మంచినీటి సదుపాయం వీధిలైట్లు వంటి సమస్యలు రాకుండా చూడడమే నా బాధ్యత అని ఆమె అన్నారు. పంచాయతీలో ప్రతి గ్రామానికి ఇంటింటి మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పరిసర ప్రాంతాల శుభ్రత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించటం జరిగిందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయం నుండి క్షేత్రస్థాయి అభివృద్ధి పనులపై సీఎం వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష





**పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9:** రాష్ట్రంలో క్షేత్రస్థాయి అభివృద్ధి పనులు, గిరిజన ప్రాంతాల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి ఆయా ప్రాంతాల్లో అనుకూలంగా ఉన్న చోట క్రొత్త పంటలు, వాటికి సంబంధించిన పంటల ఉత్పత్తు పై రైతు లకు ప్రోత్సహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహిస్తూ, పలు చూచనలు జరిచేసారు.

ఈ సమావేశంలో ప్రధానంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేక పంటల ఉత్పత్తులు, వాటి బ్రాండింగ్, మార్కెటింగ్ అంశాలపై ఆదేశాలు జారీ చేశారు.

అరకు కాఫీ, మిరియాలు, పడుపు, ప్రమోషన్,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీ, నాణ్యమైన మిరియాల సాగును మరింతగా విస్తరించాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో వీటిని ఒక బ్రాండ్‌గా ప్రమోట్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

లంబసింగి ప్రాంతంలో కుంకుమపువ్వు సాగు, ఆంధ్ర, ఊటీ, కాశ్మీర్‌గా పిలవబడే లంబసింగి పరిసర ప్రాంతాల్లో కుంకుమపువ్వు (ఝుటటతీశీఅ) సాగుకు ఉన్న ప్రాంతం అనుకూలతలపై జిల్లా కలెక్టర్ఏ ఎస్ దినేష్ కుమార్ తో చర్చించి పలు చూచనలు చేశారు. ఇక్కడి శీతోష్ణస్థితిని బట్టి కుంకుమపువ్వు ఉత్పత్తికి అనువుగా ఉన్నందున, పైలట్ ప్రాజెక్టుల ద్వారా సాగును ప్రోత్సహించి, గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

క్షేత్రస్థాయి పనుల పర్యవేక్షణ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

మన గిరిజన ప్రాంతలో ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. అరకు కాఫీ, మీరియాలుపసుపు మొదలుకొని , ప్రతి ఉత్పత్తి ద్వారా రైతుకు గరిష్ట లాభం చేకూరాలని సాంకేతికతను జోడించి వీటిని మార్కెటింగ్ చేయడమే లక్ష్యంగా తీసుకోని రైతులకు అధిక లాభాలు వచ్చేలా చూడాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా ఈ క్యాటర్ 4కి హార్టికల్చర్ లో సంబంధించిన కాఫీ మీరియాలు, పుసుపు అన్ని కూడ ఇప్పుడు రికార్డ్ అవుతుంది. 'బి' గ్రేడ్ లో ఉన్నామని రాబోయే రోజులలో జిల్లాని ాా+ కి చేరుకుంటామని, ఏ ఎస్ ఆర్, పోలవరం జిల్లా ప్రాంతంలో 40వేల ఎకరాల గ్రాస్ క్రాఫ్ట్ ఏరియా ఉన్నందున 11% ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

కాఫీ, మరియాల, పసుపు తోట అభివృద్ధికి అనుకూలంగా ఉన్నందున అదనంగా 30వేల ఎకరాల కాఫీ, మీరియాలు పెంపనానికి పిఆర్, ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా పనులు చేపట్టేందుకు సపోర్టు అనుమతులు ఇప్పించాలని కోరగా కలెక్టర్ కోరగా అందుకు ముఖ్యమంత్రి వారు సానుకూలంగా స్పందించి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారు గ్రామాలలో పిఆర్, సిసి రోడ్లు, గోకులం సెడ్స్ వంటి పనులు జరుగు చున్నవని తెపారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, అరకు కాఫీ కి మంచి పేరు ఉందని, కాఫీ మిరియాలు ూవఎష్ట్రఅశీశ్రీశీస్త్రఎ పేస్-2 ద్వారా ప్రమోట్ చేస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి చిదానందం, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డీఓ ఎం వీ ఎస్ లోకేశ్వరరావు, ప్లానింగ్ శాఖ, విద్యుత్, పరిశ్రమలు, వ్యవసాయ, పిడి డిఆర్డిఏ, డ్రామా, ఉద్యానవన, గిరిజన సంక్షేమ, శిశు సంక్షేమ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు, వితంతువులకు ఉచితంగా చీరలు పంపిణీ

భాగ్యవతి సేవా సంఘం సభ్యులు బోర్గం పూర్ణ రావు, పూర్ణిమ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 09.** మండల పరిధిలో పనసపుట్టు గ్రామ పంచాయతీ పలు గ్రామాల్లో వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు, వితంతువులకు భాగ్యవతి సేవా సంఘం సభ్యులు బోర్గం పూర్ణరావు పూర్ణిమ్మలు 50 మందికి సోమవారం గ్రామ పంచాయతీలో ఉన్న యువకులు పెద్దలు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాగ్యవతి సేవా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు మంచిసేవా కార్యక్రమలు చేశామన్నారు. కొద్ది రోజుల విరామం తరువాత గిద్దులపుట్టు, బొడ్డపడ ముఖిపుట్టు, పనసపుట్టు పోతురాజుపుట్టు, ఒంటిపుట్టు గ్రామాల వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు, వితంతువులకు సేవా సంఘం తరపున చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భాగ్యవతి సేవా సంఘంలో సభ్యులుగా ఉన్న ఈ దంపతులు మండలంలో చాలా పాఠశాలలలో పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్, రిబ్బన్లు అందిస్తూనే వస్తున్నారు. భాగ్యవతి సేవా సంఘ అధ్యక్షులతో కలిసి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయడంలో భాగస్వాములుగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. సేవా సంఘ ప్రతినిధులు వారి సొంత గ్రామా పంచాయతీలో సుమారుగా 50 మంది వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు, వితంతువులకు మొదటి విడతగా ఆరు గ్రామాల ప్రజలకు పంచాయతీకు చెందిన యువకులతో పెద్దలతో కలిసి చీరలు పంపిణీ కార్యక్రమ చేశామని వారు అన్నారు. మిగిలిన గ్రామాలకు రెండవ విడతలో పూర్తి స్థాయిలో అందిస్తామని సేవా సంఘం సభ్యులు తెలిపారు. చీరలు అందుకున్న వృద్ధులు, వితంతులు ఇలాంటి కార్యక్రమాలు తమ గ్రామ పంచాయితీలో ఎన్నాడు జరగలేదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జే శ్రీను, 6 గ్రామాల యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. ..కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 09:** ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను నిర్ణీత కాలపరిమితిలో సాధించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. పరిపాలనలో పారదర్శకత, వేగం పెంచడం ద్వారానే ప్రజా సంక్షేమం నెరవేరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లాలోని ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ సహా ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను వంద రోజుల్లోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించుకుంటూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పూర్తయిన పనుల బిల్లుల అప్‌లోడ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ఆర్థిక పురోగతిలో జిల్లాను ముందు వరుసలో నిలబెట్టాలని కోరారు.

జిల్లా ఆదాయ వనరులపై దృష్టి సారించిన కలెక్టర్, రంగాల వారీగా జీడీపీ వృద్ధిని సమీక్షించారు. ఏ రంగాల్లో వెనుకబాటు ఉందో గుర్తించి, వృద్ధిని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చిన నేపథ్యంలో, పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. రానున్న వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా గ్రామస్థాయి నుంచి పక్కాగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై రాజీ పడకూడదని, వసతి గృహాల్లో సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.


## అధ్వానంగా 11 వ వార్డు ముస్తఫా కాలనీ రోడ్లు


పెన్ పవర్ PEN POWER

అధ్వానంగా 11 వ వార్డు ముస్తఫా కాలనీ రోడ్లు

శిథిలవస్థలో బి టి రోడ్డు - అభివృద్ధికి ఆమడ దూరం

విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 19: జీవీఎంసీ తూర్పు జోన్ పరిధి 11 వ వార్డు ముస్తఫా కాలనీ మసీదు బి టి రోడ్డు పూర్తిగా పాడైపోయింది. గుంతలు రాళ్లు తేరిన రోడ్లు ఈ రహదారి ప్రయాణం నరకదారి మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ రోడ్డు సమీప వార్డు ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు, ముఖ్యంగా ఇదే ప్రాంతంలో జీవీఎంసీ ఎఫ్ ఆర్ యు హాస్పిటల్, శివాలయం,మసీదుచర్చి ఆధ్యాత్మిక ప్రార్ధన మందిరాలు,పలు విద్యాసంస్థలు,స్మశాన వాటిక సచివాలయాలకు ప్రధాన రహదారి కావడం,ఏళ్ల తరబడి ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది. ప్రజా ప్రతినిధులు ప్రధానంగా మాజీ మేయర్ వార్డు కావడం సమీప ప్రాంతాల రోడ్లు అభివృద్ధి చెందినా ముస్తఫా కాలనీ రోడ్లు అభివృద్ధి చేయకపోవడంతో ప్రజా ప్రతినిధుల తీరును ప్రజలు తప్పుపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ప్రయాణం అంటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాస్పిటల్ కి వెళ్లే పేషెంట్లు,పారిశుద్ధ్య కార్మికుల వాహనాలకు పలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు వెంటనే స్పందించి క్రొత్త రోడ్డువేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



**శిథిలవస్తలో బి టి రోడ్డు అభివృద్ధికి ఆమడ దూరం**

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 9;** జీవీఎంసీ తూర్పు జోన్ పరిధి 11 వ వార్డు ముస్తఫా కాలనీ మసీదు బి టి రోడ్డు పూర్తిగా పాడైపోయింది. గుంతలు రాళ్లు తేరిన రోడ్లు ఈ రహదారి ప్రయాణం నరకదారి

మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ రోడ్డు సమీప వార్డు ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు, ముఖ్యంగా ఇదే ప్రాంతంలో జీవీఎంసీ ఎఫ్ ఆర్ యు హాస్పిటల్, శివాలయం,మసీదుచర్చి ఆధ్యాత్మిక ప్రార్ధన మందిరాలు,పలు విద్యాసంస్థలు,స్మశాన వాటిక సచివాలయాలకు ప్రధాన రహదారి కావడం,ఏళ్ల తరబడి ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది.

పెన్ పవర్ వార్తకు స్పందన

వార్తకు స్పందించిన అధికారులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళుగా స్పందించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సీసీ రోడ్డు పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. 11వ వార్డు అధ్యక్షులు మగడ రాజారావు. వార్డించార్జ్ అచ్యుతరావు.నాయకులను ముస్తఫా కాలనీ రోడ్ల పనులను పరివేక్షించాలని తెలిపారు. వెంటనే రోడ్డు పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయడంతో స్థానిక నాయకులు స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు మంజూరు చేయ్యాలి

### బడిదేవరకొండ తవ్వకాల పనులు ఆపాలి.. ఏపి రైతు సంఘం డిమాండ్

-4లో



# వెట్టి చాకిరీ లేని సమాజమే లక్ష్యం ..జిల్లా కలెక్టర్ డా. యన్. ప్రభాకర్ రెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,పార్వతీపురం. ఫిబ్రవరి 09:** వెట్టి చాకిరీ వ్యవస్థ ఒక సామాజిక దుష్ప్రభావమని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. యన్. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్వతీపురంలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం రాలీని ఆయన ప్రారంభించారు.

వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టం–1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ ఏడాది స్వర్ణోత్సవ వేడుకల ప్రాధాన్యతను వివరిస్తూ అధికారులు ప్రత్యేక పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఎవరైనా వ్యక్తులను బలవంతంగా పనిలో ఉంచుకోవడం లేదా తక్కువ వేతనంతో వెట్టి చాకిరీ చేయించుకోవడం చట్టరీత్యా నేరమని కలక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా వెట్టి కార్మికులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే కార్మిక శాఖకు లేదా జిల్లా యంత్రాంగానికి తెలపాలని కోరారు. విముక్తి పొందిన కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు పునరావాస పథకాలను అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎస్పీ మాధవ రెడ్డిలతో కలిసి అధికారులు రాలీని నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ రాలీలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి, సహాయ కార్మిక కమిషనర్ పి. సువర్ణ, మున్సిపల్ కమిషనర్ దావ పావని, కార్మిక శాఖ అధికారులు, ఎన్ జి ఓ లు, సిబ్బంది మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2.80 లక్షల నగదు, బంగారం దొంగతనం కేసు చేదించిన పోలీసులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, కాశీబుగ్గ. పిబ్రవరి 09 :** ఈ నెల 7వ తేదీన కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసారు. నిందితుడు నుండి దొంగిలించిన నగదు మరియు బంగారు వస్తువులను పూర్తిగా స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ డీఎస్పీ షేక్ సహాబజ్ అహ్మద్ తెలిపారు. వీధిలో ఒంటరిగా ఉన్న మహిళను గుర్తించిన ఆమెకు కూల్ డ్రింక్‌లో మత్తు మాత్రలు కలిపి త్రాగించి, ఆమె మత్తులోకి వెళ్లిన తరువాత, ఇంట్లోని చిన్న స్టీల్ పెట్టె నుండి 2లక్షల,50వేల రూపాయల నగదు మరియు అర తులం బంగారు వస్తువులు (3 ముక్కల పుడకలు, ఒక చెవి దిద్దు) దొంగిలించి అక్కడ నుండి నిందితులు పరారయ్యారు. దీంతో 08.02.2026 న కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేసారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తును రికవరీ చేసామని, ప్రదాన నిందితుడు పలాస మండలం శాసనం గ్రామానికి చెందిన ముండి గణేష్ ఏ అత్తె నాగరాజు, వయసు 22 సంవత్సరాలు కాగా మరో ఇద్దరు అతని స్నేహితులు కలసి ఈ దొంగతనం చేసారని, ఈ ముగ్గురు సులబంగా డబ్బు సంపాదించాలని దొంగతనానికి పాటు పడినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారని, ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపర్చనున్నట్లు కాశీబుగ్గ డిఎస్పీ తెలిపారు.

## తెర్లాం PHజని సందర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, బొబ్బిలి. పిబ్రవరి 09 :** తెర్లాం మండల హెడ్ క్వార్టర్లో ఉన్న ౧౨౧౨ (ప్రైమరీ హెల్త్ సెంటర్) ని బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) నేడు సందర్శించారు.. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతీ నెల 9వ తేదీన గర్భిణీ మహిళలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి భోజన సదుపాయం కల్పించాలని కోరారు. అలానే, వారితో కలిసి వచ్చినవాళ్ళు కూర్చోడానికి ఆసుపత్రి సముదాయంలో ఒక షెడ్డును నిర్మించాలని కోరగా, ఎమ్మెల్యే తమ తండ్రిగారు ఆర్.వి.జి.కె.రంగారావు గారి జ్ఞాపకార్థం తన సొంత నిధులతో షెడ్డును నిర్మిస్తానని మరియు ప్రతినెలా ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ఉచిత భోజన ఏర్పాటు కూడా చేస్తానని హామీ ఇచ్చారు.

అలాగే, నూతన ఆసుపత్రి భవన నిర్మాణం గురించి కూడా ప్రతిపాదించగా, తప్పకుండా సంబంధిత మంత్రి గారితో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని తెలిపారు.. అంతవరకు, తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, మ(్రాపు యుగంధర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నబజారు వీధిలో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, బొబ్బిలి. పిబ్రవరి 09 :** పట్టణంలోని 5 మరియు 6వ వార్డులకు సంబంధించిన నూతన రోడ్డు నిర్మాణానికి బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) శంకుస్థాపన చేసారు. చర్చి సెంటరు వద్ద ఉన్న రామాలయం నుంచి మార్కెట్ నాలుగు రోడ్ల జంక్షన్ వరకు రూ18.5 లక్షలతో ఈ రోడ్డు పనులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సుంకరి సాయిరమేష్, 6వ వార్డు కౌన్సిలర్ మరియు బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, 5వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వెలగాడ హైమావతి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి, పలు వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు మంజూరు చేయ్యాలి

### బడిదేవరకొండ తవ్వకాల పనులు ఆపాలి.. ఏపి రైతు సంఘం డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. పిబ్రవరి 09 :** మన్యం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు 2026-27 బడ్జెట్లో నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం పార్వతీపురం కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి. అనంతరం పిజిఆర్ఎస్ సూపరిండెంట్ జయలక్ష్మీకు వినతిపత్రాన్ని అందించారు. జిల్లాలోని జంఝావతి ప్రాజెక్టు నిర్మాణం 48 ఏళ్ళయినా నేటికి పూర్తి చేయకపోవడం అన్యాయమని, ఒడిస్సాలో రీవర్లో 1100 ఎకరాలు భూమి, 30 మంది ప్రజలు నివసించే గ్రామం మునుగుతాయనే ఒడిస్సా వివాదం కారణం చెబుతున్నారని ఇది ఎన్నేళ్ళయినా పరిష్కారం కాని సమస్యగా మిగిలిపోయిందని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఒడిస్సా, చత్తీస్ ఘడ్, తెలంగాణాలో వేల ఎకరాలు భూమి, వేల కుటుంబాలు, 50వేల ఎకరాలు అటవీ భూమి మునిగిపోతున్నా ప్రాజెక్టు నిర్మాణం ఆగడం లేదనీ, మరి జంఝావతి ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు జరగడంలేదో ప్రభుత్వం తెలపాలని కోరారు. ప్రస్తుతం కేంద్రంలో ఎన్టిఎ, రాష్ట్రంలో ఎన్డీఎ కూటమి, ఒడిస్సాలో ఎన్డీఎ ట్రిబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి, వివాదం పరిష్కారం చేసి జంఝావతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. జంపర్ కోట మినీ రిజర్వాయర్ 1995లో శంకుస్థాపన చేశారని, కాదారు గెడ్డ, వనకాబడి గెడ్డ, పెద్దగెడ్డ, మినీ రిజర్వాయర్లు 2006లో శంకుస్థాపన చేసి హెడ్వర్క్ పూర్తి చేశారని, గత 15 ఏళ్ళ నుండి కాలువలు నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించకపోవడంతో ఇవి కేవలం 10-15 కోట్లు ఖర్చుపెడితే అయిపోయేపనులు కూడా చేయకపోవడం అన్యాయమని తెలిపారు. తోటపల్లి రిజర్వాయర్ 2014లో నేటి ప్రభుత్వమే పూర్తయిందని, కానీ పాలకొండ, వీరఘట్టం మండల రైతులు తీవ్రమైన నష్టానికి గురౌతున్నారనీ చెప్పారు. నేటికి సుంకి గ్రామ నిర్వాసితులకు వారి ఇళ్ళ స్థలాలు వారికి అప్పజెప్పలేదని, నందివానివలస గ్రామ నిర్వాసితులకు ఇళ్ళ స్థలాలే ఇవ్వలేదని, బాసంగి గదబవలన గిరిజనులకు భూమికి నష్టపరిహారం ఇవ్వలేదని ఇవే సమస్యలతో పెద్దగెడ్డ నిర్వాసితులు కూడా బాధ పడుతున్నారన్నారు. పెద్దగెడ్డ ఎడమ కాలువ నిర్మాణం చేసి పాచిపెంట, సాలూరు మండలాల్లో 5వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని, వెంగళరాయ సాగర్ అదనపు ఆయకట్టుకు నీరిస్తామని హామీ ఇచ్చి పని మాత్రం చేయడం లేదనీ మండిపడ్డారు. ఒట్టిగెడ్డ, వెంగళరాయ సాగర్ ప్రాజెక్టులు సిల్టుతో నిండిపోయాయనీ, సిల్టు తీసివేస్తే నీరు నిలబడుతుందనీ తెలిపారు. గుమ్మడిగెడ్డపై డైవర్స్ స్కీమ్ ఉందనీ అక్కడే మినీ రిజర్వాయర్ నిర్మిస్తే కురుపాం, కొమరాడ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చనీ గుర్తుచేశారు. పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామం వద్ద సాకిగెడ్డపై ఈనాటికి రైతులు ఇసుక బస్తాలను గెడ్డలో అడ్డంగా వేసి నీటిని చిట్టిగెడ్డకు మళ్ళించి 80 ఏళ్ల నుండి వందల ఎకరాలు సాగుచేసుకుంటున్నారనీ, సాకిగెడ్డపై చెక్ డ్యాం నిర్మిస్తే రైతులకు అంత కష్టం, ఖర్చు ఉండదనీ తెలిపారు. గిరిజన ప్రాంతంలో తాడికొండ గెడ్డ, రాళ్ళగెడ్డ, పనసమానుగెడ్డ, కేదారిపురం గెడ్డ తదితర అనేక గెడ్డలపై చిన్న మొత్తాలతో మినీ రిజర్వాయర్లు నిర్మించి వేల ఎకరాలకు సాగునీరువాలని కోరారు. రిటైర్ అయిన లష్కర్ల స్థానంలో కొత్తవారిని నియమించకూడదనే ప్రభుత్వ నిబంధన వలన నీటి నిర్వహన అధ్వానంగా మారిందనీ అతి తక్కువ ఖర్చుతో నిర్మాణం జరిగిపోయే జిల్లా ప్రాజెక్టులను ఇంత అన్యాయానికి గురిచేసి 80 వేల కోట్లు ఖర్చుచేసి పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనడం మరీ అన్యాయమని, దశాబ్దాల కాలం నిర్లక్ష్యం చేయబడి అన్యాయం చేసిన మా ప్రాజెక్టులకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి జిల్లా అభివృధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి లక్ష్మునాయుడు, కె.రవీంద్ర, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి, బి.నారాయణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రాము , బి.గౌరమ్మ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, సోంపేట. ఫిబ్రవరి 09:** సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోంపేటలోని విబిఆర్ ఫంక్షన్ హాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ మీడియా అకాడమీ కార్యదర్శి వి.మణిరాం, ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, సీనియర్ జర్నలిస్ట్ డి.సోమసుందర్, సీనియర్ పాత్రికేయులు బొడ్డుపల్లి రాజగోపాలరావు, కృత్రిమ మేధా పై సీనియర్ జర్నలిస్ట్ ట్రైనర్ విజయ్ కుమార్ కుర్రా, ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్ కార్యదర్శి సనపల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రాజు, గ్రామీణ పాత్రికేయులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తోటపల్లి రిజర్వాయర్ లో గుర్రపు డెక్కను తొలగించటానికి స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తు ఆహ్వానం

తోటపల్లి ఈఈ హెచ్. మన్మధరావు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 09:** గరుగుబిల్లి మండలం, తోటపల్లి గ్రామంలోని తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ రిజర్వాయర్ నందు ఉన్న గుర్రపు డెక్కను స్వచ్ఛందంగా తొలగించి ఉపయోగకరమైన సరుకులుగా తయారు చేసుకొనుటకు ఎన్.జి.ఓ మరియు స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తోటపల్లి కార్యనిర్వాహక ఇంజనీర్ హెచ్. మన్మధరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తోటపల్లిలో బ్యారేజ్ ప్రాజెక్టు లో ఉన్న గుర్రపు డెక్కను, స్వచ్ఛంద సంస్థలు తమ స్వంత ఖర్చులతో తొలగించడానికి ముందుకు వస్తే ఆమోదించమని జిల్లా కలెక్టర్ గారు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. కావున ఆసక్తి గల ఎన్.జి.ఓ మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈనెల 17వ తేదీలోగా తమ దరఖాస్తులను తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు 9441253015 నెంబర్ కు సంప్రదించవచ్చునని ఆయన ప్రకటనలో తెలిపారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ కు దృష్టికి సమస్యలు



**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 09**
విశాఖ కలెక్టరేట్ పి. జి .ఆర్ .ఎస్ లో జాయింట్ కలెక్టర్ ,అదనపు జిల్లా మెజిస్ట్రేట్ గొబ్బిళ్ళ విద్యాధరి కి అగనంపూడి మరియు ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలు పైన వినత పత్రం అందజేసిన 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర,ప్రధాన కార్యదర్శి విందుల రాజు,
స్టీల్ ప్లాంట్ నిర్వాసితులైన ఆర్ కార్డు ఉన్న నిరుద్యోగులందరికీ శాశ్వత పరిష్కారం మార్గం చూపించాలని, ఫార్మసిటి నిర్వాసితుల దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు, స్మశాన వాటిక స్థలము శాశ్వత పరిష్కారం. నిర్వాసితుల కోటాలో మేజర్ మ్యారేజ్ సన్స్ మగ పిల్లలు లేని ఇంటిలో మేజర్ మ్యారేజ్ డాటర్స్ కి ఇంకా ఇవ్వాల్సిన స్థలాలు జాప్యం లేకుండా ఇవ్వటం. ఫార్మా నిర్వాసితులకు ఆర్ కార్డు గుర్తింపు ఇచ్చి ఫార్మా పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలని, నిర్వాసితులకు ఫార్మా పరిశ్రమలకు సమస్యలు పరిష్కరించుకోవడానికి అనుసంధానంగా ఒక నోడల్ ఆఫీసర్ ని నియమించాలని,అలాగే అగనంపూడి ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీలలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా మౌలిక వసతులు అభివృద్ధి చేయడానికి వేగంగా కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు.

## జీవవైవిధ్య పరిరక్షణ కోసం గ్రీన్ సోల్జర్స్ కృషి అవసరం

- ప్రతి విద్యార్థి గ్రీన్ సోల్జర్ కావాలి
- అడవుల పరిరక్షణ మానవాళి బాధ్యత
- ఏ జీవి అంతరించిన నష్టం మానవాళి కే
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం

**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 9**
జీవవైవిధ్య పరిరక్షణ కోసం గ్రీన్ సోల్జర్స్ కృషి అవసరం అని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం జిల్లా ఎంవిపి కాలనీలోని సమత డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ సరాబంది అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ జీవవైవిధ్య పరిరక్షణ కోసం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ హరిత సైనికులు గా (గ్రీన్ సోల్జర్స్) గా మారి అడవులు పరిరక్షణకు, సమస్త జీవుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అడవుల పరిరక్షణ మానవాళి బాధ్యత అన్నారు. ఏ జీవి అంతరించిన నష్టం మానవాళి కే అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని వివరించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ సరాబంది మాట్లాడుతూ పర్యావరణ, జీవావరణ పరిరక్షణ కోసం నిరంతరం తమ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, మనం జీవిస్తున్న ఈ భూగోళం, సమస్త జీవరాశి ఆరోగ్యంగా ఉండాలంటే మానవాళి కృషి చాలా అవసరం అన్నారు. ఏ జీవి అంతరించినా మానవాళికి మనుగడే నష్టం అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శిల్ప, లెక్చరర్ డాక్టర్ శ్రీదేవి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి రాజేష్ కుమార్, రామకృష్ణ, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో యోధుని మేలుకొలుపు కార్యక్రమం






**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 09:**దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ ఆటోనమస్ లో ఫిబ్రవరి 9, 2026న యోధుని మేల్కొలుపు అనే ప్రేరణాత్మక మరియు పరస్పర చర్యలతో కూడిన ప్రత్యేక సెషన్‌ను నిర్వహించారు.
ఈ కార్యక్రమం స్వీయ అవగాహన మరియు బృందపనితనం యొక్క శక్తి" అనే అంశంపై నిర్వహించబడింది. విద్యార్థుల్లో స్వీయ అవగాహన, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, మరియు బృందపనితనాన్ని పెంపొందించడమే ఈ సెషన్ ముఖ్య ఉద్దేశ్యం.
ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రేరణాత్మక వక్త డా. నాగి రెడ్డి కొవ్వూరి ఫెసిలిటేటర్‌గా పాల్గొని, విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు. ఆయన మాటలు విద్యార్థులను ఆలోచింపజేస్తూ, అంతర్గత శక్తిని గుర్తించేందుకు ప్రోత్సహించాయి.
ఈ కార్యక్రమాన్ని కళాశాల యొక్క ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో, డా. మానేంద్ర సాయి, డీన్ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్స్ నాయకత్వంలో నిర్వహించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు టీమ్ బిల్డింగ్ సామర్థ్యాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిలిచింది.
కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. అరుణధతి గారు మాట్లాడుతూ, ఇటువంటి ప్రేరణాత్మక మరియు కెరీర్–ఆధారిత కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, బాధ్యతాయుతమైన మహిళా ఇంజినీర్లుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ సెల్ చేసిన ప్రయత్నాలను ఆమె అభినందించారు.
ఈ సెషన్ విద్యార్థులను తమ సామర్థ్యాలను గుర్తించేందుకు, ఆత్మసందేహాలను అధిగమించేందుకు, మరియు సమిష్టి కృషితో విజయాన్ని సాధించేందుకు ప్రేరేపించింది.
అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఎంతో అర్థవంతంగా మరియు ప్రభావవంతంగా జరిగింది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంలో సంస్థ నిరంతరం కృషి చేస్తోంది.




## హృద్రోగంకు గురైన వారికి సి.పి.ఆర్.తో పునర్జన్మను అందించవచ్చు

- సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి సి.పి.ఆర్. శిక్షణ ..జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 09 :** సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసు సిబ్బందికి సి.పి.ఆర్. లో సుశిక్షులను చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 9న శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజానికి మెరుగైన సేవలందించేందుకు పోలీసు సిబ్బందికి సి.పి.ఆర్. నిర్వహించుట ద్వారా సుశిక్షులను చేసేందుకు సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్పీ దామోదర అన్నారు. ఏదైనా రహదారి ప్రమాదం లేదా మరేదైనా సంఘటన జరిగినట్లుగా సమాచారం అందిన వెంటనే ఫ్రంట్ లైను వారియర్ సంఘటనా స్థలానికి చేరేది పోలీసులేనన్నారు. సంఘటనా స్థలంలో గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న వారికి అవసరాన్ని బట్టి గోల్డెన్ అవర్స్ లో సి.పి.ఆర్. చేస్తే, వారికి పునర్జన్మ అందించిన వారమవుతామన్నారు. అయితే, సి.పి.ఆర్. ఎప్పుడు, ఎలా, ఎంతసేపు నిర్వహించాలన్న విషయాలపై తప్పనిసరిగా పూర్తి అవగాహన ఉండాలన్నారు. వైద్యులు సూచించిన పద్ధతిలో సి.పి.ఆర్. నిర్వహిస్తే, సత్ఫలితాలిస్తుందన్నారు. రెగ్యులర్ జీవితంలో మన బంధువులు లేదా చుట్టు ప్రక్కల వారికి లేదా అపస్మారక స్థితిలో ఉన్న వారికి అవసరమైన సందర్భాల్లో సి.పి.ఆర్. నిర్వహించే విధానం పట్ల పోలీసు సిబ్బందిని సుశిక్షులను చేసేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.
ఏ పరిస్థితుల్లో సి.పి.ఆర్. అందించాలన్న విషయం పట్ల అవగాహన అవసరమని సుఖీభవ ఆసుపత్రి వైద్యులు డావ పి.ఎస్.వి.రామారావు అన్నారు. గుండె నుండి రక్త ప్రసరణ ఆగిపోయినపుడు గుండె కొట్టుకోవడం ఆగిపోతుందని, కార్డియక్ అరెస్టును గుర్తించి, సకాలంలో స్పందించి సి.పి.ఆర్. చేస్తే, తిరిగి గుండెపని చేస్తుందని, తద్వారా మనిషి ప్రాణాలను నిలపవచ్చునన్నారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో సుఖీభవ ఆసుపత్రి వైద్యులు డా॥ పి.ఎస్.వి.రామారావు రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, సుఖీభవ ఆసుపత్రి టెక్నికల్ సిబ్బంది, మార్కెటింగు ఎగ్జిక్యూటివ్ సత్తిబాబు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం అభివృద్ధిపై గంటా దిశానిర్దేశం



**భిమిలి, పెన్ పవర్,, ఫిబ్రవరి 09 :**సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఇటీవల బా ధ్యతలు స్వీకరించిన జె. వెంకట్రావు సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీ పీ కాలనీలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింహాచ లం దేవస్థానం సమగ్ర అభివృద్ధికి స్పష్టమైన, దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేయాలని ఎ మ్మెల్యే గంటా సూచించారు. ఏప్రిల్ 20న జరగ నున్న స్వామివారి చందనోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పక్కా ఏర్పా ట్లు చేయాలని ఆయన అధికారులకు సూచిం చారు. ఈ భేటీలో వేదపండితులు మంత్రోచ్ఛా రణలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సహాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తిరుమలేశ్వరరావు, ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ వైభవం దిశగా విశాఖ ఉక్కు- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 09 :** గత కొన్నేళ్లుగా ఉత్పత్తిలో కుంటుబడి నష్టాల బాట పట్టిన విశాఖ ఉక్కు కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ, సంస్థ ఉద్యోగుల కృషి, పట్టుదలతో లాభాల బాట పట్టిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కేవలం నలభై ఐదు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో కుంటుబడిన ఈ పరిశ్రమ ఈ వార్షిక సంవత్సరం ద్వితీయార్థంలో రికార్డు స్థాయిలో 94 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో దూసుకుపోతుందని అన్నారు. 2024-25 రెండవ త్రైమాసికంలో 9,215 టన్నులుగా ఉన్న రోజువారీ హాట్ మెటల్ ఉత్పత్తి ప్రస్తుతం రెట్టింపై 19401 టన్నులకు చేరుకుందని తెలియజేశారు. కేంద్ర ఆర్థిక సాయం, రాష్ట్రప్రభుత్వ సహకారంతో ఈ ప్రగతి సాధ్యమైందని తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో రూ. 54 కోట్ల లాభాలను ఆర్జించటం శుభ సంకేతమని మంత్రి అన్నారు. నష్టాల ఊభిలో ఉన్న "ఆంధ్రుల హక్కు"ను కాపాడి, తిరిగి లాభాల భాట పట్టించటంలో కీలకంగా వ్యవహారించిన ప్రతి ఒక్కరికి ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంత ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ పురోగతిని కొనసాగిస్తే పారిశ్రామిక రంగంలో విశాఖ ఉక్కు మళ్ళీ పూర్వవైభవం సాధించటం ఖాయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.



## ప్రభుత్వ ఈఎస్ఐ ఆసుపత్రి తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ గణబాబు





- పేద క్యాన్సర్ రోగులకు ఉచితంగా రూ.2.9 కోట్ల విలువైన ఇంజక్షన్లు
- కూటమి ప్రభుత్వంలో సంచలన నిర్ణయం

**ములగాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 09 ::**సింధియా న్యూ కాలనీ సమీపంలో ఉన్న ప్రభు త్వ ఈఎస్ఐ ఆసుపత్రిని ప్రభుత్వ విప్, పశ్చి మ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు సోమవా రం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.
ఆసుపత్రి పరిశుభ్రత పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఆయన, రోగులు మరియు సంద ర్శకులతో మాట్లాడి ఎదురవుతున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అమలు చేస్తున్న వ్యర్థాల విభజన విధానాన్ని పరిశీలించిన గణబాబు, వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్లు, ఓపీ రోగులను పరా మర్శించి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుప త్రి అభివృద్ధి, సేవల నాణ్యత, పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఖరీదైన చికిత్స భారం మోయలేని పేదలకు కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో కీలక నిర్ణ యం తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 5 లక్షలు, రూ. 2 లక్షల విలువ చేసే ఖరీదైన క్యాన్సర్ ఇంజక్షన్లను సుమారు 96 మంది రోగులకు ఉచితంగా అందించామని, వీటి మొత్తం విలువ దాదాపు రూ. 2.9 కోట్లుగా ఉందని ఆయన వెల్లడించారు. పేదల ప్రాణాల ను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ ఆసుపత్రి సూపరిం టెండెంట్ ఫణీంద్ర, ఆర్ఎంఓ శ్రీధర్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలాబ్ లో డిఆర్ డిపో నిర్మించండి...!



- రేషన్ సరుకుల కోసం 15 కిలోమీటర్ల మేర కాలినడక
- తహశీల్దార్ కు వినతి ఇస్తున్న వైసిపి మండల ఉపాధ్యక్షులు కృష్ణ

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 9:** మండల కేంద్రమైన రాజేంద్ర పాలెం పంచాయితీ మారుమూలన ఉన్న సోలాబు గ్రామంలో డి ఆర్ డిపో నిర్మించాలని మండల వైసీపీ ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ కోరారు. సోమవారం తాసిల్దార్ మురళి బాబును నర్సి కృష్ణ తో పాటు జోగంపేట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోలాబు గ్రామంలో డిఆర్ డిపో నిర్మించాలని వినతి పత్రం అందించారు. అనంతరం తాసిల్దార్ కు గ్రామస్తులు సుమారు 15 కిలోమీటర్ల మేర సురేంద్ర పాలెం వచ్చి మినీ డి ఆర్ డిపోలో రేషన్ సరుకులు తీసుకోవలసి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇంటి వద్దకే వచ్చి నిత్యవసర సరుకులు అందించేవారు అని, ఇప్పుడు అవి తీసుకోవాలనుకుంటే సురేంద్ర పాలెం కాలినడకన వచ్చి ఒకరోజు అంతా సమయం కేటాయించవలసి వస్తుందని ఈ సందర్భంగా వివరించారు. వెంటనే ఉన్నతి అధికారులతో మాట్లాడి రేషన్ డిపో మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంతల రంగారావు, వంతల సీత, వంతల బుజ్జిబాబు, కోనే కన్నయ్య తో పాటు పలువురు గ్రామస్తులు కలిసి తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు.

## పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ లో ఆధార్ నమోదు కేంద్రం.





**పాడేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 9:** అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కేంద్రం స్థానిక ఐటీడీఏ లో సోమవారం ఆధార్ నమోదు సెంటర్ను ఐటిడిఏ పీవో తిరుమణి శ్రీ పూజ ప్రారంభించారు.
ఈ ప్రారంభోత్సవంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 150 ఆధారు ఎన్రోల్మెంట్లు కిట్లు మంజూరయ్యాయని,వీటిని జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. కేంద్రం ద్వారా పుట్టిన తేది సవరణలు, బయోమెట్రిక్ అప్డేట్స్ మరియు కొత్త ఆధార్ వంటి సేవలు ఇక్కడ లభిస్తాయని ముఖ్యంగా సచివాలయాలు మరియు ఆధార్ సేవ కేంద్రాల ద్వారా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఏ ఒక్క దరఖాస్తు కూడా తిరస్కరణకు గురికాకుండా చేస్తామని ఆమె తెలిపారు. మారుమూల ప్రాంతాలలో పరిష్కారం అవ్వలేని ఆధార్ ఫిర్యాదులు పాడేరు ఐటీడీఏ ఆధార్ సెంటర్లో పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ ఏపీఓ పి టి జి. వెంకటేశ్వరరావు, పీఎంయు ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ అధికారి రాంగోపాల్, అదనపు ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ అధికాలు రాజేష్ మరియు లోహిత్, పాద్యమి ఐటీ సొల్యూషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేతలు



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 9:** కొయ్యూరు తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల వైసీపీ నేతలు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో వైసీపీ నేతలు నీలపు సూరిబాబు, బకులూరు సర్పంచ్ పొట్టిక శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆ పంచాయితీల్లో పలు భూ సమస్యల గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ వాటిని పరిష్కరించే అందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మెరిసిన "గిరి" తేజాలు...

- రెజ్లింగ్ పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక
- అభినందించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పిడి నూకరాజు



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 9:** ఆంధ్రప్రదేశ్ అమేచూర్ రీజనింగ్ చిత్తూరులో జరిగిన అండర్20,17,15, బాల బాలికల పోటీల్లో విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 5 నుండి 8 వ తేదీ వరకు జరిగిన రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో కొయ్యూరు ఐటిడిఏ రెజ్లింగ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు ఐటీడీఏ రెజ్లింగ్ అకాడమీలో విద్యార్థి విద్యార్థినులు అండర్ 20,17,15, బాల బాలికలు రాష్ట్రస్థాయిలో ఛాంపియన్షిప్ సాధించారు. వచ్చే నెలలో జరిగే పోటీలకు నేషనల్ పోటీలకు ఈ రెజ్లింగ్ అకాడమీ నుండి 19 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనున్నట్లు నిర్వాహకులు వ్యాయామ ఉపాధ్యాయులు అంబటి నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతం నుండి నేషనల్ స్థాయికి రెజ్లింగ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అంబటి రాము, జలుమూరి గణ, అంబటి రాంబాబు, తదితరులు విద్యార్థులను అభినందించారు

# కీ.శే.మజ్జి అప్పారావు వర్థంతి సందర్భంగా అనాద వృద్దులకు అన్నదాన కార్యక్రమం



**ఆనందపురం, పెన్ పవర్ , పిబ్రవరి 09:** ఆనందపురం మండలం యంపిపి ప్రతినిధి మజ్జి వెంకట్రావు సోదరుడు కీ.శే. మజ్జి అప్పారావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఆనందపురం మండలంలోని తర్లువాడ పంచాయతీ లో కుటుంబ సభ్యులు సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది.సంస్మరణ సభలో బాగంగా కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు కీ.శే మజ్జి అప్పారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం యంపిపి ప్రతినిది మజ్జి వెంకట్రావు సతీ సమేతంగా మధ్యాహ్నం మధురవాడ లో గల వృద్దాప్య అనాద శరణాలయం 100 మందికి మందికి భోజనం ఏర్పాటు చేశారు.మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ నా సోదరుడు భౌతికంగా మాద్య నుంచి దూరం అయినా చిరంజీవి లా మా మనసుల్లో ఉంటాడని గుర్తు తెలుసుకున్నారు.ప్రతీ విషయంలో రాముడు కి తన సోదరుడు లక్ష్మణుడు ఏవిదంగా తోడుగా ఉండేవాడో నా సోదరుడు అప్పారావు కూడా తాను బ్రతికిన దినములు అన్నింటిలో నాకు ప్రతీ విషయంలో చేదోడు వాదోడుగా ఉండేవాడిని అన్నారు.ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిది అని కుటుంబ సభ్యులు అన్నారు.పంచాయితో ప్రజలకు మంచి చేయడంలో అన్నదమ్ములు ఇరువురు ముందుండే వారని గ్రామ ప్రజలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో యంపిపి డా.మజ్జి శారదా ప్రియాంక,వైసిపి పార్టీ వర్కింగ్ కమిటీ అద్యక్షులు మజ్జి వెంకట్రావు,తర్లువాడ సర్పంచ్ బిర్బి నాయుడు,బాలి అప్పల రాజు (బంకు రాజు) ,బాలి వెంకట రాజు,కుటంభ సబ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్ ను సన్మానించిన సిపిఐ నేతలు

- వివిధ సమస్యలపై వినత పత్రం అందజేత
- అల్లూరి జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 9:** మండలంలో నూతనంగా విధుల్లోకి చేరిన తహశీల్దార్ పి మురళి బాబును భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ముందుగా తహశీల్దార్ మురళి బాబును దుస్సాల్వతో సత్కరించి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మండలంలో ఉన్న వివిధ సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా మన్యంలో డోలి మూతలు లేని రహదారులు నిర్మించాలని మంచినీరు సాగునీరు కల్పించాలని అలాగే వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మండలంలో సుదూర గ్రామాల నుండి తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై గిరిజనులు వస్తుంటారని వారి యొక్క పనులు ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి వారిని పంపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్యము రాజు కనకరాజు, వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు

# భీమిలిలో రూ.160 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం





- భీమిలి ఎమ్మెల్యే గంటా శంకుస్థాపనలు

**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 09 :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. నియోజకవర్గం లోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.160 కోట్లకు పైగా వ్యయంతో వివిధ అభివృద్ధి కార్యక్రమా లకు శ్రీకారం చుట్టినట్లు ఆయన వెల్లడించారు.
సోమవారం 2వ వార్డు పరిధిలోని సబ్బివానిపే ట, దొరతోట, డెక్కాతిపేట, సంగివలస, రాజ లింగంపేట, కుమ్మరివీధి తదితర ప్రాంతాల్లో రూ.4.15 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో అభివృద్ధి పనులు వెల్లువలా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.201419 మధ్య కాలంలో భీమిలి ఎమ్మెల్యేగా, మంత్రిగా రూ.4,700 కోట్లతో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే స్థాయిలో అభివృద్ధిని సాధించి, 93 వేల రీసౌండ్ మెజారిటీతో ఆశీర్వదించిన భీమి లి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, జీరు సత్యం, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర, పాసి నరసింగరావు, సూరాల సత్య వరప్రసాద్, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

**పీజీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే పాల్గొనడం**

భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మంచినీటి సరఫరా, హౌసింగ్ వంటి సమస్యలపై నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్ కూడా పాల్గొన్నారు.

**అంతర్జాతీయ స్విమ్మర్‌కు అభినందనలు**


నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన చింతపల్లి అనితను ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు జీవీఎంసీ భీమిలి జోనల్ కార్యాలయంలో ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరి న్ని అంతర్జాతీయ పతకాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# "హెచ్.టి.ఎం.ఎల్ " పై ఐదు రోజుల శిక్షణ తరగతులు




**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 9:** మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం హెచ్ టి ఎమ్ ఎల్ పై ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. సోమవారం రిసోర్స్ పర్సన్ టి. సత్య వరప్రసాద్, పీఎం ఉష పథకం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వి. చిట్టబ్బాయి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ... నేటి డిజిటల్ యుగంలో వెబ్ టెక్నాలజీలపై అవగాహన ప్రతి విద్యార్థినికి అవసరమని తెలిపారు. ముఖ్యంగా హెచ్ టి ఎం ఎల్ నేర్చుకోవడం ద్వారా వెబ్ డిజైన్, ఐటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ వర్క్‌షాప్‌కు కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తుండగా, రిసోర్స్ పర్సన్ టి. సత్య వర ప్రసాద్ హెచ్ టీ ఎం ఎల్ కు సంబంధించిన ప్రాథమిక అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. డాక్యుమెంట్ స్ట్రక్చర్, ట్యాగ్స్, అట్రిబ్యూట్స్, ఫార్మాటింగ్ వంటి అంశాలతో పాటు ప్రాక్టికల్ సెషన్ల ద్వారా వెబ్ పేజీల రూపకల్పనపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను ఉత్సాహపరిచారు. ఈ ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతులను విద్యార్థునులు చక్కగా సద్వినియోగం చేసు కుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

# 24 కాలనీలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే గంటా దృష్టికి.



**భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి**

**ఆనందపురం, పెన్ పవర్,ఫిబ్రవరి 09,** ఆనందపురం మండలం ఆనందపురం గ్రామంలో 24 కాలనిలో ఉన్నటువంటి సమస్యల పైన భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారిని ఆయన యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు గత 20 సంవత్సరాలుగా ఆనందపురం గ్రామ పంచాయతీ 24 కాలనీలో సిసి రోడ్లు సైడ్ కాలువలు ప్రధానమైన సమస్యలాగా ఉన్నాయి దాంతోపాటు గతంలో 24 కాలనీ దగ్గర ఒక వాటర్ ట్యాంక్ కి అనుసంధానంగా ఒక బిల్డింగ్ నిర్మించారు ఇప్పుడు ఆ బిల్డింగ్ పురాతనైపోయి బిల్డింగ్ కూలిపోయే పరిస్థితి వచ్చింది ఆ కాలనీలో నివసిస్తున్న వంటి చిన్నపిల్లలు ఆడుకుంటూ ఆ బిల్డింగ్ లోపల వెళ్లడం జరుగుతుంది దానివల్ల ప్రమాదం ఎప్పుడైనా జరగొచ్చని అక్కడ ఉన్న కాలనీ వాసులు భయపడుతున్నారు ఆ భవనం కూల్చివేసి ఆ ప్లేస్ లో కమ్యూనిటీ బిల్డింగ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు అదేవిధంగా ఆనందపురం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా చాలా మంది మహిళలు చిన్న వయసు లోనూ భర్తలను కోల్పోయి ఇద్దరు ముగ్గురు పిల్లలతో జీవిస్తు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు వాళ్లకి అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున వితంతువ పెన్షన్ మంజూరు చేయాలని మహిళలందరినీ ఆనందపురం గ్రామ జనసేన పార్టీ కుప్ప రామలక్ష్మి ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెంటనే స్పందించి మీ యొక్క సమస్యలను తొరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి. విశాఖ జిల్లా జై యాత యువసేన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముడసల శ్రీను జనసేన పార్టీ కార్యకర్తలు కుప్ప అప్పారావు, చుక్క రాజు,కుప్ప ఆనంద్,మరియు మహిళలు పాల్గొన్నారు



# నీట్ యూజీ2026 నోటిఫికేషన్ విడుదల

**మార్చి 8 వరకు దరఖాస్తులు మే 3న పరీక్ష**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 09 :**వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ2026 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పరీక్షను మే 3, 2026న నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది.నీట్ యూ జీ2026కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ల స్వీకరణ ఫిబ్రవరి 8 నుంచి ప్రారంభమైం ది. అభ్యర్థులు మార్చి 8 రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్‌టీఏ స్పష్టం చేసింది.
ఈ ఏడాది నీట్ దరఖాస్తు విధానంలో కొత్త ని బంధనలు ప్రవేశపెట్టారు. దరఖాస్తు సమయం లో అభ్యర్థులు లైవ్ ఫొటో తీసుకోవడం తప్ప నిసరిగా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో క్యాప్చర్ చేసిన లైవ్ ఫొటోను ఆధార్ డేటాతో ఆటో మేటిక్‌గా సరిపోల్చే విధానం అమలు చేస్తు న్నారు. ఒకవేళ ఫొటో ఆధార్‌తో సరిపోలక పోతే, అభ్యర్థులు తమ గుర్తింపును నిర్ధారించే ఇతర ధ్రువీకరణ పత్రాలను అదనంగా అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.అభ్యర్థుల గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ విధానాన్ని కూడా ఈ ఏడాది నుంచి అమలు చేశారు. అంతేకాకుండా, అభ్యర్థులు దరఖాస్తులో పేర్కొన్న ప్రస్తుత మరియు శాశ్వత చిరునామా ఆధారంగా పరీక్ష కేంద్రాన్ని సిస్టమే ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది.
నీట్ యూజీ2026కు సంబంధించిన పూర్తి వివరాలు ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

# పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష తేదీ మార్పు ..జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 09 :** మార్చ్ 20వ తేదీన జరగాల్సిన పదవ తరగతి ఇంగ్లీష్ పబ్లిక్ పరీక్ష తేదీని ప్రభుత్వం మార్పు చేసినట్టు జిల్లా విద్యాశాఖధికారి పి. బ్రహ్మాజీరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాద్యాయులు, ప్రధానోపాధ్యాయులు (ఎమీా), మండల విద్యాశాఖాధికారులు (వీజుూా) మారిన ఇంగ్లీష్ పరీక్ష తేదీని గమనించాలని కోరారు. ప్రస్తుత పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చ్ 20వ తేదీన నిర్వహించాల్సిన తృతీయ భాష-ఇంగ్లీష్ పరీక్ష జరగాల్సిన రోజున ప్రభుత్వం ఈద్-ఉల్-పితర్ (రంజాన్) పండుగ ప్రకటించిన నేపథ్యంలో ఇంగ్లీష్ పరీక్షను ప్రభుత్వం మార్చ్ 21వ తేదికి మార్చిందని, మిగతా అన్ని పరీక్షలు ముందుగా ప్రకటించిన పరీక్షల టైమ్ టేబుల్ ప్రకారమే యధావిధిగా నిర్వహించబడతాయని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 9:** జిల్లాస్థాయి క్రీడా పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు విద్యార్థులు ప్రతిభ: కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ, మై భారత్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో తేదీ 7.2.2026 శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల పోటీలకు గాను వాలీబాల్ (పురుషులు) ప్రథమ బహుమతి ని అలాగే బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని గెలుపొందారు. అలాగే షాట్ పుట్ లో కూడా ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుపొందారు అని ఫిజికల్ డైరెక్టర్ కె ప్రసాద్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా మోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# స్థానిక పత్రికలపై వెరిఫికేషన్ పేరుతో వేధింపులు ఆపాలి





✷ పీజీఆర్ఎస్‌లో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఘాటైన ఫిర్యాదు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 09 :** సర్క్యులేషన్ 5 వేల కాపీలు దాటిన స్థానిక పత్రికలపై మళ్లీ మళ్లీ వెరిఫికేషన్ (పరిశీలన) నిర్వహిస్తామంటూ సమాచార, పౌర సంబం ధాల శాఖ అధికారులు చేస్తున్న వేధింపులను తక్షణమే నిలిపివేయాలని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ఇప్పటికే సర్క్యులేషన్ వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ, మళ్లీ అదే పేరుతో పరిశీలనలు అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఇలాంటి వెరిఫికేషన్ లేకుండానే ప్రెస్ అక్రిడి టేషన్లు జారీ అవుతున్నప్పుడు, కేవలం విశాఖ జిల్లాలోనే స్థానిక పత్రికలను లక్ష్యంగా చేసుకో వడం అన్యాయమని తెలిపారు. వెరిఫికేషన్ తప్పనిసరి అనుకుంటే అన్ని కేటగిరీల పత్రి కలకు సమానంగా అమలు చేయాలి తప్ప, స్థానిక పత్రికలపై మాత్రమే దృష్టి పెట్టడం సబబు కాదని అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీకి సమాచార శాఖ అధికారులు తప్పుడు సమాచారం అంద జేస్తూ, సమగ్ర చర్చ లేకుండా నిర్ణయాలు తీసు కుంటున్నారని ఆరోపించారు. తొలి సమావే శంలోనే పలు స్థానిక దినపత్రికల రెన్యువల్ అక్రిడేషన్లను నిలిపివేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

ఈ విషయంపై స్పందించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.200 కోట్లు కేటాయించాలి

ముఖ్యమంత్రికి పీజీఆర్ఎస్ ద్వారా వినతి

ఫిబ్రవరి 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, వారి సంక్షేమానికి రూ.200 కోట్లు ప్రత్యేకంగా కేటాయించాలని జర్నలిస్టు సంఘా ల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించాల్సిన వినతి పత్రాన్ని పీజీఆర్ఎస్ వేదికలో జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం జర్నలిస్టులకు ఉచితంగా నాలుగు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడం, ఇతర రాష్ట్రాల మాదిరిగా నెలకు రూ.10 వేల పింఛన్ సదుపాయం కల్పించడం, నాన్ ఎంప్యానెల్ పత్రికలకు అలాగే 10 వేల లోపు సర్క్యులేషన్ ఉన్న ఎంప్యానెల్డ్ దిన పత్రికలకు ప్రెస్ అక్రిడేషన్ల సంఖ్య పెంపు వంటి అంశాలను వినతి పత్రంలో ప్రస్తావించారు.

అదేవిధంగా జర్నలిస్టులపై దాడులను నివా రించేందుకు ప్రత్యేక అటాక్స్ కమిటీల ఏర్పాటు, ప్రమాద బీమా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచి అమలు చేయాలని కోరారు. ఈ వినతిని ప్రభుత్వానికి పంపిస్తామని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టు బాలభాను, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్, ఆర్. అబ్బాస్, ఎం. శ్రీహరి, ఎన్. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

## అభివృద్ధి పై గంధం శ్రీను చొరవ అభినందనీయం :ఎమ్మెల్యే పల్లా







✷ రూ.40 లక్షలతో మినీ కళ్యాణ మండపం నిర్మాణం

✷ అంగరంగ వైభవంగా కళ్యాణ మండపం ప్రారంభం.

**గాజువాక: పెన్ పవర్, ఫిబ్రవరి 09:** జీవీఎంసీ 76 వార్డు అభివృద్ధి పై గంధం శ్రీనివాసరావు చూపిస్తున్న చొరవ అభినందనీయం అని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కితాబు ఇచ్చారు . సోమవారం జీ.వీ.ఎం.సీ 76వ వార్డు లో బీ.జే.ఆర్ కాలనీ లో రూ.20 లక్షలతో నిర్మించిన మినీ కళ్యాణ మండపం, రామ చంద్ర నగర్ లో రూ.20 లక్షలతో మినీ కళ్యాణ మండపం నిర్మాణానికి శంకు స్థాపన మరియు రూ. 20 లక్షలతో అమరావతి పార్కు అభివృద్ధికి శంకు స్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలో సుమారుగా అన్ని వార్డు లలో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని అన్నారు. కోట్లాది రూపాయలతో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వేగవంతంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమస్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం హయామములో రాష్ట్ర ప్రజలకు సుభిక్ష పాలన అందుతుందన్నారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేశామని మౌలిక సదుపాయాల కల్పన కు ఎంతగానో కృషి చేశామని తెలిపారు. ప్రజల సమస్యల ను దృష్టిలో పెట్టుకుని అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో గాజువాక టీడీపీ ఇంచార్జి ప్రసాదుల శ్రీను, వార్డు అధ్యక్షుడు జిత్తుక అప్పల రాజు, సెక్రటరీ కూన వెంకట్రావు, బీ.జే.ఆర్ కమిటి సభ్యులు కాకినాడ పెంటారావు, రాజేష్, అనపర్తి రమణ, మనోహర్, భోగి రాజు, మహేష్, హేమంత్, కన్నారావు, రాము, పైడి రాజు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి.



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.

**అరకులోయ పెన్ పవర్ 9 :** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంపై కూటమి నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అరకులోయ నియోజకవర్గం మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలతో దేశంలోనే ప్రముఖమైన ఎన్డిడిబి,ఎన్డిఆర్ఐ ల్యాబ్లు చేసిన పరీక్షల్లో ఆరోపించినట్లుగా ఎలాంటి జంతువుల కొవ్వుగాని,గొడ్డు కొవ్వు ,పంది కొవ్వు ,చేప కొవ్వు తిరుమల ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరగలేదని రిపోర్ట్ వచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం తిరుపతి లడ్డు విషయంలో ఒక అబద్దం చెప్పి దానిని కప్పిపుచ్చుకోవాలని మరిన్ని అబద్ధాలు చెప్తూ వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తుందని మండిపడ్డారు.

2024 సంవత్సరంలో కూటమి అధికారం చేపట్టిన తర్వాతనే,కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి తిరుమల తిరుపతి లడ్డుని తెరపైకి తీసుకువచ్చి డైవర్షన్ పాలిటిక్స్ తో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా లడ్డు విషయంలో కూటమి ప్రభుత్వం తప్పు జరిగిందని తెలుసుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి,రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఒక పత్రిక ప్రకటనలో వారు డిమాండ్ చేశారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం

✷ క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో రూపేష్

**పద్మనాభం, పెన్ పవర్,, ఫిబ్రవరి 09 :** పద్మనాభం మండలంలోని మద్ది గ్రామపంచాయతీలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు.ఎఫ్.ఎస్) పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. రూపేష్, గ్రామ/వార్డు సచివాలయాల విభాగానికి చెందిన ఉప ఎంపీడీవో ఆర్.కే. నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, పద్మనాభం మండలం మొత్తం యు.ఎఫ్.ఎస్ సర్వే పరిధిలో 17,072 కుటుంబాలు ఉండగా, ఇప్పటివరకు 8,992 కుటుంబాల సర్వే పూర్తయిందని తెలిపారు. ఇంకా 8,080 కుటుంబాల సర్వే పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. యు.ఎఫ్.ఎస్ సర్వేను పూర్తిగా ముగించడంలో కృష్ణాపురం గ్రామపంచాయతీ వంద శాతం పూర్తి చేసి ముందంజలో ఉందని తెలిపారు.

మిగిలిన అన్ని గ్రామపంచాయతీలు కూడా సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. యూనిఫైడ్ ఫ్యామి లీ సర్వే పూర్తయిన లబ్ధిదారులకు యు.ఎఫ్. ఎస్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇకపై ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, అర్హులైన వారు ఏ ప్రభు త్వ పథకమైనా పొందవచ్చని వివరించారు.

మండలంలోని గ్రామ ప్రజలందరూ యు.ఎఫ్.ఎస్ సర్వేను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో కే. రూపేష్ కోరారు.



## కూటమి ప్రభుత్వం హయాంలో కోట్లాది రూపాయల అభివృద్ధిపనులు:ఎమ్మెల్యే పల్లా



**గాజువాక: పెన్ పవర్, ఫిబ్రవరి 09:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాజువాక నియోజకవర్గ వ్యాప్తంగా 230 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 71 వ వార్డు శ్రీనగర్ హైవే జంక్షన్ నుంచి సుందరయ్య కోలనీ మీదుగా దుర్గా నగర్ వరకు సుమారు రూ.2.25 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు ఆధునీకరణ పనులకు స్థానిక కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రజలు ఆశించిన అభివృద్ధి,సంక్షేమం జరగకపోవడం వలనే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని, 71 వ వార్డుని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,నాయకులు పప్పు రాజారావు,పప్పు శంకరరావు,కరణం కనకారావు,రొంగలి నాయుడు,వార్డు సెక్రెటరీ రామచంద్రరావు,సుబ్బరాజు,దాంరోతి అప్పారావు,గుంట సూర్య నారాయణ,సహదేవరావు,కోట మోహన్,త్రినాథరావు,పైడిరాజు,చీకటి అప్పారావు,అప్పలరాజు, నర్సింగరావు,జయప్రకాష్,జగన్,జనసేన వీర మహిళ శంకరమ్మ,ఎస్ఈ రాయల్ బాబు,డీఈఈ అప్పారావు,ఏఈ సంతోష్,వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్,ఆర్పీలు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంజేరులో డ్రానేజీ కాలువ సమస్యను రాజకీయం చేస్తున్న వ్యక్తులపై విచారణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. పిబ్రవరి 09 :** భోగాపురం మండలం ముంజేరు గ్రామంలో కాలువ నిర్మాణం వలన గ్రామస్తులకు ఎటువంటి నష్టం లేదని, కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ రాజకీయాల కోసం గ్రామంలో సమస్యలు సృష్టిస్తున్నారని, గ్రామస్తుల మధ్య చిచ్చు పెట్టి, వర్గ, కుల రాజకీయాలకు ప్రోత్సహిస్తున్నారని ముంజేరు గ్రామానికి చెందిన చంకపల్లి నూకాలమ్మ జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 9న ఫిర్యాదు చేసారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. భోగాపురం మండలం ముంజేరు గ్రామంలో కాలువ నిర్మాణం కాకపోవడం వలన గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు అందరూ ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్యం బాగుండాలన్న సదుద్దేశ్యంతో గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, కోర్టు ఆదేశంతో పంచాయతీ తీర్మానంతో, అధికారుల ఆదేశాలతో కాలువ నిర్మాణం చేపట్టారని, ఈ కాలువ నిర్మాణం వలన కాలువ ప్రక్కన నివసిస్తున్న గ్రామస్తులెవ్వరికి ఎటువంటి ఇబ్బంది లేదని, తాము కూడా కాలువ ప్రక్కనే ఉంటున్నామని, ఎటువంటి ఇబ్బంది లేదని గ్రామస్తులు కొంతమంది తెలిపారన్నారు. కానీ, ఈ విషయాన్ని రాజకీయం చేస్తూ కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ రాజకీయాల కోసం గ్రామంలో సమస్యలు సృష్టిస్తున్నారని, ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ, వర్గ విభేదాలకు కారకులవుతున్నారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న తనపై దౌర్జన్యం చేస్తూ, దుర్భషలాడుతూ కొంత మంది వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తనను ఊరి నుండి తరిమేస్తామని, పెట్రోల్ పోసి తగలబెడతామని బెదిరిస్తున్నారని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని ఆశ్రయించారని తెలిపారు. ఈ విషయమై విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికి తీయాలని, రాజకీయ స్వలాభం కోసం సమస్యలు సృష్టిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజయనగరం ఇంచార్జ్ డీఎస్పీ ఆర్.గోవిందరావు, భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్ ను ఆదేశించినట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్థిక అవగాహనతోనే భద్రమైన జీవితం : జిల్లా కలెక్టర్





ఫైనాన్షియల్ లిటరసీ వీక్2026 పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 09 :**ప్రజల్లో ఆర్థిక అంశాలపై సరైన అవగాహన ఉంటేనే భద్రమైన భవిష్యత్తు సాధ్యమవు తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ఫైనాన్షియల్ లిటరసీ వీక్2026"ను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం తన ఛాంబర్‌లో ఎల్‌డీఎం శ్రీనివాస రావు, బ్యాంకు అధికారులతో కలిసి ఫైనాన్షియల్ లిటరసీ వీక్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పొదుపు అలవాటు, బాధ్యతాయుత రుణ వినియోగం, డిజిటల్ లావాదేవీల భద్రత, సైబర్ మోసాల నివారణ, బీమా, పెన్షన్ వంటి అంశాల పై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.ప్రజలు అనధికారిక పెట్టుబడి పథకాలకు దూరంగా ఉండాలని, అధికారిక బ్యాంకులు మరియు గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల సేవలను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైన వెంటనే ఎఎవతీఛీఅఎ వ.న్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని లేదా 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఫైనాన్షియల్ లిటరసీ వీక్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే అవగాహన కార్యక్రమా ల్లో విద్యార్థులు, మహిళలు, రైతులు, స్వయం ఉపాధి వర్గాలు చురుకుగా పాల్గొని ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## వేదాంత విజిసిబి పోర్ట్ సహకారంతో విశాఖ దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు పరిధిలోని పద్మానగర్ వద్ద శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ పునఃప్రారంభం






**విశాఖ దక్షిణ పెన్ పవర్ ఫిబ్రవరి 9:** ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా సామాజిక భవనాల రూపురేఖలను మార్చడంతో పాటు కొత్త కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సామాజిక భవనాల నిర్మాణం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.
శెట్టిబలిజ సామాజిక వర్గం నియోజకవర్గంలో కీలకమైనదని, ఎన్నికల సమయంలో అందించిన సహకారాన్ని మరిచిపోలేమని అన్నారు. కమ్యూనిటీ హాల్ ఆధునీకరణకు సుమారు ఏడు లక్షల రూపాయల వ్యయం చేసినట్లు తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఫ్లోరింగ్, విద్యుత్ సదుపాయాలు, లైటింగ్ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచినట్లు వివరించారు.
శెట్టిబలిజ కమ్యూనిటీ భవనం పునర్నిర్మాణానికి సహకరించిన వేదాంత విజిసిబి పోర్ట్, జీవీఎంసీ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, స్థానిక కార్పొరేటర్ సాధిక్, ఎస్‌కేఎంఎల్ మాజీ చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, స్థానిక పెద్దలు శ్రీనివాస్, దానేష్, రాజు, ఇల్లా రాజు, కోటమ్మ, ప్రణీత్, కొండబాబు, తాతారావు, మసేన్, రాజా, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్ అప్పారి గిరిబాబు, కృష్ణ గౌడ్, గణేష్, వేదాంత సిఎస్ఆర్ హెడ్ లక్ష్మీ, ఆపరేషన్ హెడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం.

ఈ ఈ అప్పారావు.

**గోపాలపురం ,పెన్ పవర్, ఫిబ్రవరి 9.**నియోజకవర్గంలోని దేవరపల్లి సెక్షన్ పల్లంట్ల 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. పల్లంట్ల సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనులు నిమిత్తం నిలుపుదల చేయనున్నామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందన్నారు. పల్లంట్ల టౌన్ లీడర్, పల్లంట్ల వ్యవసాయ ఫీడర్, రాతి చెరువు, చిక్కాల, లక్ష్మీపురం, పాశాలమ్మ విద్యుత్ పీటర్లు ఆపి వెయ్యడం జరుగుతుందన్నారు. వ్యవసాయ విద్యుత్తును రాత్రి 1:00 నుండి 9 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు.
వినియోగదారుల సమస్యను అర్థం చేసుకొని సహకరించాలని అప్పారావు కోరారు.

## విపత్తు నిర్వహణలో డ్రోన్లు పాత్ర ఎంతో కీలకం









**ఐఐటి ఆచార్యులు డాక్టర్ సర్వేంద్రనాథ్**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఫిబ్రవరి 09.**వైర్ లెస్ కమ్యూనికేషన్, విపత్తు నిర్వహణలో డ్రోన్లు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయని తిరుపతి ఐఐటి ఆచార్యులు డాక్టర్ సర్వేంద్రనాథ్ తెలిపారు. ఏపీ నిట్ లోని ఈసీఈ విభాగం, ఐఐటి హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో తిహన్ సహకారంతో డ్రోన్ టెక్నాలజీ వైర్ లెస్ కమ్యూనికేషన్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అనే అంశంపై ఎస్టీ విద్యార్థులకు ఐదు రోజులపాటు నిర్వహించనున్న వర్క్‌షాప్ ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ నరసింహారావు బనవతు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ సర్వేంద్రనాథ్ మాట్లాడుతూ వ్యవసాయం, నిఘా, మ్యాపింగ్, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో డ్రోన్ల వినియోగం రోజురోజుకు పెరుగుతుందని చెప్పారు. విపత్తు ప్రాంతాలను సర్వే చేయటం, కమ్యూనికేషన్ వ్యవస్థలను పునరుద్ధరించటం, శోధన మరియు రక్షణ చర్యలకు సహాయపడటం వంటి పనులను డ్రోన్లు అత్యంత వేగంగా సమర్థవంతంగా నిర్వహించి ప్రాణాలను కాపాడుతున్నాయని చెప్పారు. మనుషులు వెళ్లలేని ప్రాంతాలకు సైతం సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో డ్రోన్లను పంపి సమాచారాన్ని సేకరిస్తున్నారని తెలిపారు.
విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ముందుకు సాగాలని వివరించారు. తిహాన్ హబ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ రెడ్డి ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యత, వాటి ప్రయోజనాలు, యూఏవి కమ్యూనికేషన్ సిగ్నల్ ప్రాసెసింగ్, నియంత్రణ విధానాలు, డిజాస్టర్ మేనేజ్మెంట్ అప్లికేషన్ల గురించి తెలియజేశారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చుదిద్దుకునేందుకు
ఇటువంటి వర్క్‌షాప్ లు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయంలో పారిశుద్ధ్య వైఫల్యం

మురుగు పేరుకుపోవడంపై గంటా తీవ్ర ఆగ్రహం





**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 09:** కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయంలో నెలకొన్న దారుణమైన పారిశుద్ధ్య పరిస్థితులపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాల్వల్లో మురుగు పేరుకుపోయి ఉండటం వల్ల విద్యార్థుల ఆరో గ్యానికి ముప్పు ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, "పారిశుద్ధ్యం ఇంత ఘోరంగా ఉంటే రోగాలు రావా?" అంటూ సంబంధిత అధికారులను నిలదీశారు.
ఇటీవల నవోదయ విద్యాలయంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో సోమవారం ఆయన విద్యాలయాన్ని సందర్శిం చారు. ఒక విద్యార్థికి మలేరియా సోకిన నేప థ్యంలో దోమల నివారణ కోసం జీవీఎంసీ సిబ్బంది శనివారం ఫాగింగ్ చేయగా, దాని ప్రభావంతో కొంతమంది విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారని విద్యాలయ అధికారులు తెలిపారు. అయితే మరోవైపు, స్నాక్స్‌గా ప్యాకేజ్డ్ ఫుడ్ తీసుకున్న కారణంగా విద్యార్థుల్లో వాంతులు, తలతిరగడం వంటి లక్షణాలు కనిపించాయని మరో వాదన వినిపిస్తోంది.
ఈ ఘటనలో 50 మందికి పైగా విద్యార్థులు అనారోగ్యం పాలవగా, వారిలో 8 మందికి స్థానిక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో చికిత్స అందించారు. విద్యాలయంలో కోలుకుంటున్న విద్యార్థులను ఎమ్మెల్యే గంటా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అస్వస్థతకు గల కారణాలపై విద్యార్థులతో మాట్లాడిన ఆయన, తరగతి గదులు, టాయిలెట్లు, గ్రంథాలయం, ల్యాబ్‌లను పరిశీలించారు.
మధ్యాహ్న భోజన సమయానికి డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన గంటా, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నాణ్యత లేని బంగాళాదుంపలు వాడుతున్నట్లు గుర్తించిన ఆయన, భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
కిచెన్ మరియు డైనింగ్ హాల్ పక్కన కాల్వలో మురుగు పేరుకుపోయి ఉండటాన్ని చూసి ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం ఇంత దారుణంగా ఉంటే వ్యాధులు రావడం సహజమేనని వ్యాఖ్యానిస్తూ, తక్షణమే డ్రైనేజీ శుభ్రం చేయాలని జీవీఎంసీ సిబ్బందిని ఆదేశిం చారు. విద్యాలయంలో తీవ్రమైన పరిస్థితులు లేనప్పటికీ, తాగునీరు మరియు పారిశుద్ధ్య సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయని మీడియాతో మాట్లాడిన గంటా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, కూటమి నేతలు గరే గుర్నాథ్, దాసరి శ్రీనివాస్, పిల్లా వెంకట్రావు, మాన్యాల సోంబాబు, కె. అచ్యుత రావు, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారా యణ, నమ్మి రమణ, పోతిన ప్రసాద్, నాగేశ్వర రావు, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ ప్రసాద్ ను పరామర్శ - యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాణక్య



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 09.**వైసిపి ముంచంగిపుట్టు మండల యువజన విభాగం అధ్యక్షుడు గౌరీ ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక సిహెచ్సీలో చికిత్స పొందుతున్నారన్న సమాచారం తెలుసుకొని ఆసుపత్రికి వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగం చాణక్య వెళ్ళి ప్రసాద్ ను పరామర్శించారు. వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అందించిన వివరాలు ప్రకారం.. జే.సి.ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ అరబిరు జగబంధు, వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్, వైసిపి సీనియర్ నాయకులు మూర్తితో కలిసి రేగం చాణక్య ఆసుపత్రికి వెళ్లి ప్రసాదును పరామర్శించి ధైర్య పరిచారు. పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందనీ భరోసా ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com